


రామారావుకి ఊహ తెలియని రోజుల్లో తల్లి పోయింది. పద్దెనిమిదేళ్ళు నిండకుండానే తండ్రి పోయాడు. పోయిన తండ్రితో పాటే.... ఉన్న స్థితీ, ఆస్తీ అంతా పోయింది!

'ఒకప్పుడు గౌరవంగా బ్రతికిన కుటుంబంలో మనిషే ఈ నాడిలా బజార్ల పాలయ్యాడు' అని జాలి తలచి కుటుంబ స్నేహితులూ.... కాస్త మంచి వాళ్ళైన ఇరుగూ పొరుగూ వాళ్ళు మొదట్లో పూనుకోకపోతే పరిస్థితు లెలా ఉండేవో గానీ.... నలుగురూ నాలుగు చేతులు వెయ్యడం వల్లే, కొంత తను చదవగలనన్న ధైర్యం కల

గడం.... నలుగురూ సహాయం చేశారు, మాట నిలబెట్టుకోవాలన్న తాపత్రయంతో చదవడం..., దైవికంగా స్కాలర్ షిప్ లాంటి వొచ్చి కాలేజీ చదువైందనిపించు కుని తను యూనివర్సిటీ చదువు చదివే దాకా రావడం జరిగాయి——

అలా ఎమ్మెస్సీ చదివేదాకా వచ్చాడు కాబట్టి అనో....లేక, ఈ స్టేజ్‌లో నైనా సహాయం చేయాలని పించిందో.... రామారావు యూని వర్సిటీలో చేరడానికి విశాఖపట్నం వచ్చేసరికి, భోజన వసతి సౌక ర్యాలు చెయ్యడానికి ముందుకు వచ్చాడు రామారావు మామయ్య పరంధామయ్య.

రామారావు ఎదురు చెప్పలేదు.

నిజానికి పరంధామయ్య రామా రావుకి సొంత మామయ్య కాదు. ఏదో దూరపు చుట్టం మొదట్లో. రామారావు ఒక్కగానొక్క సవితి అక్కయ్య రాధమ్మ పరం ధామయ్య గారి పెద్ద కోడలవ డంతో...ఆ చుట్టరికం కాస్త దగ్గ రైంది.

అలా చేరిపోయాడు రామా రావు అనకాపల్లి నుంచి విశాఖ పట్నం...ఇహపోతే....

*　　　*　　　*

ఆ ఇంటికి పెద్ద పరంధామయ్య!

బ్రతికినంత కాలం ఆయన ఆ హోదానే కోరుకుంటాడు. తన కొడుకులు తనంత వాళ్ళైనా కూడా తన మాటకి ఎదురు చెప్పరు. 'తనకా గౌరవాన్ని తు. చ. తప్ప కుండా ఇస్తారు' అని ఊరు కోడు. ఆ ఇంటికి పెద్ద దిక్కుగా, రిటైర్డ్ మిలట్రీ ఆఫీసరుగా, ఎవ రైనా సరే, ఆయన మాటకి పొర పాటున కూడా ఎదురు తిరిగే పరిస్థితి రాకూడదన్నట్టు కట్టు దిట్టాలు చేసుకోడమే ఆయన దిన చర్య.

ఆయనకి బ్లడ్ ప్రెషర్. కోప మొచ్చినా, బాధ కలిగినా తట్టుకో లేరు. ఆరోగ్యానికి దెబ్బ. 'పోనీలే మనమే ఆయనపెద్దరికాన్ని మన్నిం చినా, లేక మన్నించినట్లు నటించినా ఏమిటి నష్టం?' అని అనుకుంటారు పెళ్ళాం పిల్లల్తో సంసారాలు చేసే పరంధామయ్య ముగ్గురు కొడు కులూ!

ఎటొచ్చీ కోడళ్ళే ఇబ్బంది పడి పోతూంటారు.

కేవలం పిల్లల్తోనూ, ఇంటిబాధ్య తలతోనూ క్షణం తీరికలేని పెద్ద కోడలు రాధమ్మ మొదట్లో విసు క్కునేది కాదుగాని, రాను రాను ముసలాయన పిల్లల విషయాల్లో

కూడా కలుగజేసుకుని ఏవేవో కట్టు దిట్టా లంటూ రొస్టు పడిపోవడం చూపిన దగ్గర్నుంచీ మాత్రం చికాకు పడేది.

ముసలాయనివన్నీ పట్టించు కునే వాడు కాదు. మిలట్రీ డిసి ప్లినే ఆయన సిద్ధాంతం.

అయితే, ఆ ఇంట్లో పరం ధామయ్యగారి సిద్ధాంతా లేమాత్రం సహించలేని వ్యక్తి శశి.

శశి రాధమ్మ కూతురు. స్వయానా రామారావు మేనకోడలు!

* * *

"నీకు తమ్ముడూ, నాకు మా మయ్యా అని ప్రత్యేకంగా జాలి పడటం కాదమ్మా! నువ్వే ఆలో చించు. ఏదో తిండి పెడుతున్నాం కదా అని అంత హీనంగా చూస్తామా? ఎమ్మెస్సీ చదువు తున్నాడు. ఇవాళో రేపో పెద్ద ఉద్యోగంలోచేరి ఉన్నతమైన స్థానా నికి వెళ్తాడు. అది స్ఫురించ దెవ రికీ....చెప్పే పనీ....చెప్పకూడని పనీ అంటూలేదు. అడ్డమైన పన్లకీ తిప్పుతారు. ఎవరి అవసరాలకి వాళ్ళు వాడుకుంటున్నారు మామ య్యని. చెప్పమ్మా! జాలిపడి ఉద్ధ రించడానికి తెచ్చారా, లేక కొం పలో ఓ నమ్మకమైన బంట్రోతవ సరమని చేరదీశారా?"

"శశీ...!"

"తప్పమ్మా! మనం ఎదుటి మనిషిని బాధపెట్టకూడదు. చేత కాకపోతే వీల్లేదని చెప్పేస్తే.... ఎంతో సంస్కారవంతంగా ఉం టుంది."

"నే చెప్పేది వినిపించుకో కుండా ఏమిటి నీ వితండ వాదన?"

"అనవసరం కాబట్టి వినను. అయినా ఎదురుగా నువ్వుంటే కడి గేదును-నువ్వుచేసిన నిర్వాకానికి. పనిమనిషి రాకపోతే రాక పోయింది. ఒక్కపూట తిండితినక పోతే చస్తానా? క్యారేజీ మామయ్య కిచ్చి పంపించావు కాలేజీ కివాళ- ఏం? అలా అతనికి పన్లు చెప్పడానికొచ్చే నోరు అవసరమైతే సర్ది చెప్పడానికి రాదా? చెప్పు, నీకు భయమైతే నే చెబుతాను నాన్న గారితో, తాతగారితో.

ఏదీ పట్టించుకోరు నాన్న, అన్నీ తనకే కావాలనుకుంటారు తాతగారు.

చదువుకోవడాని కొచ్చాడు మామయ్య. అదే అతని పని. అడ్డమైన చాకిరీలు చేయించేది చేయించుకుంటూ రకరకాల రూల్సూ, అథార్టీలు పెట్టి సంస్కార హీనంగా వ్యవహరిస్తున్నది చాలక

నా పరంగా ఈ ప్రత్యేక నిబంధన లేవిఁటీ- చెప్పు?

లేనివాడు కాబట్టి గుణం కూడా లేనివాడయ్యుంటాడనా? నన్నర్థంటుగా పెళ్ళిమాటల్లో దింపేస్తాడని భయమా? లేపుకు వెళ్ళిపోవడమో, అది కుదరకపోతే కనీసం మాన భంగం చేసేస్తాడేమోనన్న గగుర్పాటా? ఏవిఁటి- నా విషయం వచ్చేసరికి అతనికి లక్ష రూల్సు?

ఏం? రామారావు మావఁయ్య మేడెక్కకూడదా? నేనుంటే అసలా ఛాయల్లోనే మసలకూడదా? నాతో చనువుగా మాట్లాడకూడదా? తన ఫ్రెండొస్తే హాల్లో కూర్చోకూడదా? రాత్రి తొమ్మిది దాటొస్తే రాద్ధాంతమా? చెప్పమ్మా- ఏవిఁటీ రూల్సు? అన్నింటికీ నువ్వు మౌనం దాల్చి ఊరుకుంటావు. ఆ మాత్రం సర్దిచెప్పలేవూ తాతగారికి? ఎట్లీస్ట నాన్నగారితోనైనా చెప్పించలేవూ? అయినా, వద్దులే! నీకా శ్రమొద్దు. నేనే అడుగుతాను తాతగార్ని. చూడు, ఇవాళే నీలేపి అడిగేస్తాను."

"శశీ!"

"నువ్వింకేం చెప్పకమ్మా!"

"శశీ..!"

"............"

* * *

"నువ్వు కూడా అమ్మలా తయారౌతున్నావు మావఁయ్యా! నువ్వుండేది పరాయి కొంపలో కాదు. మరెందుకు నోరు విప్పి మాట్లాడలేవో నాకర్థంకాదు. నువ్వేం చిన్నపిల్లాడివా? అన్నీ రూల్సూ, అథార్టీలూనూ!

లక్షసార్లు చెప్పేను- బజారెళ్ళడం, కూరలు తేవడం, రేషన్ షాపుకెళ్ళడం-ఇలాంటివన్నీ చేస్తే కాలేజీ కెళ్ళే లోపల క్షణమైనా తీరికుంటుందా నీకు చదువుకోడానికి?

కాలేజీనుంచి సరాసరి ప్రైవేట్లు చెప్పుకోడానికెళ్తావు. ఆరోగ్యం సంగతి చూసుకోవు. తిన్నావా, లేదా అన్నది కూడా నీకు పట్టదు. ఊరికే రొస్టు పడిపోతూంటావు. నా మాట విను మామయ్యా! దయచేసి ఇంటి పనులు మానేయ్! తాతగారు ఆలస్యం అయిందేమని అడిగితే... 'ప్రైవేట్లు చెప్పుకోడానికి వెళ్ళుతున్నాను' అని నిర్భయంగా చెప్పేయ్.

నీకింకో నిజం చెబుతున్నాను- కొంపలో ఓ ఎటండరవసరమై నిన్ను చేరదీశారీ ముసలాళ్ళు. స్కాలర్‌షిప్‌తో, ప్రైవేటుమీద నీకొచ్చే సంపాదనతో హాయిగా ఏ రూమ్‌లోనో, హాస్టల్లోనో ఉండ

వచ్చు, నువ్వు.

తాతగారూ, నాన్నగారూ ఏదో అనుకుంటారేమోనని నీ భవిష్యత్ పాడుచేసుకోకు. వీళ్ళట్టి స్వార్థ పరులు.

ఒక మనిషిని చేరదీస్తే, కేవలం తిండి ఒక్కదానితోటి సరిపోతుం దనుకొనే ఈ జనాలకి, నీకూ అవ సరాలుంటాయనీ, వాటికూడా ఇతర్లమీద ఆధారపడకుండా ఉండేందుకు నువ్వు ప్రైవేట్లు చెబు తున్నావనీ, పద్దులు రాస్తున్నావనీ వీళ్ళకి స్ఫురించదు. నువ్వే ఎదురు పడి చెప్పాలి.

'మీ ఇంట్లో ఉండమంటారా, నన్ను మర్యాదగా చూడండి-లేక పోతే నా దారి నే చూసుకోగలను' అని తాతగార్ని నిలేసి చెప్పు! మళ్ళీ ఆయన నీ విషయంలో కల్పించుకోరు. నీ మీదేదో అథార్టీ చెలాయించాలని అనుకోరు. తనకు తనే సిగ్గుపడి తప్పుకుంటాడు.

నిజం చెప్పాలంటే....

నీలాంటి వాళ్ళని వందమందిని పోషించినా ప్రాయశ్చిత్తం కాని ముదనష్టముందీ కొంపలో. ఇంకా ఇంకా ఇంకా వచ్చి చేరిపోతోంది కూడా.

నా మాట విని! ప్లీజ్, ఆయన కన్నీ చెప్పేయ్ మామయ్యా!"

"అది కాదు శశీ...!"

"మరేం చెప్పకు మామయ్యా! నేను చెప్పినట్లు చెయ్యి. నీ కోసం కాకపోయినా, దయచేసి నా కోసం! సరేనా? ప్లీజ్!"

"శశీ!"

"..............."

* * *

"'నీ కోసం కాక పోయినా.... దయచేసి నా కోసం' అంది శశి. ఏవిఁటి దీనికి అర్థం క్రిష్ణమూర్తీ?"

"అర్థం అంటూ ఏముంటుంది రామారావ్? ఆడపిల్ల చేష్టల్లోనే వ్యక్తమౌతుంది తన అంతర్యం. ఇంటిల్లిపాదీ నీవిషయం పట్టించుకో నప్పుడు... ముఖ్యంగా ముసలాళ్ళు రూల్సులాటివేవో పెట్టి ఇల్‌ట్రీట్ చేస్తున్నప్పుడు....తను ఎదురుతిరిగి నీ పక్షం మాట్లాడింది."

"అంటే ఏవిఁటి?"

"ఉజ్వలమైన నీభవిష్యత్తు తప్ప తనకి కావలిసింది మరొకటిలేదవి ప్రతిక్షణం నీ సుఖం కోసం తాపత్రయపడే వ్యక్తి మనసులో ఏముంటుందో నువ్వు గ్రహించ నట్టూ.... గ్రహించినా బైటపడ నట్టూ ఉండటం వల్లే.... తను చేస్తున్న ఏ పనైనా, నీ కోసం కాకపోయినా 'తనకోసం' అంటూ నిర్భయంగా చెప్పేసింది. ఏ ఆడ పిల్లా ఇంతకంటే చెప్పుకోదు—

యూ ఆర్ లక్కీ మైడియర్ రామారావ్! శశి నిన్ను ఆరాధిస్తోందన్న దాంట్లో సందేహంలేదు" అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరచిన మిత్రుడివైపు అదోలా క్రొత్తగా చూశాడు రామారావు.

* * *

"...నిర్మలమైన నీ చిరునవ్వు ఎదుటి మనిషిలో నవజీవనాన్ని కలిగిస్తుంది. వెన్నలాంటి నీమనస్సు దహించుకుపోయే ఏ హృదయాన్నైనా ఆహ్లాదపరుస్తుంది. చల్లని నీ నీడ పడినంతలో బాధలన్నీ మర్చిపోతారు నీ చుట్టూ వున్న


# శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్సుస్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడీ గుడివద్ద, ఫోన్ : 551, తెనాలి (ఎ.పి.)
బ్రాంచి : 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాస్-17

## దీర్ఘవ్యాధులకు వుత్తమ సిద్ధ వైద్యము



హస్త ప్రయోగంవల్ల, అతి సంభోగము వలన అంగము చిన్నదై అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక్క దోస్‌తో ఎన్నడూ, కని విని ఎరుగనంత వీర్య స్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తిచెందు స్త్రీ, పురుషులు వాడదగినది-స్వస్థులు.) హెర్నియా (గిలక) కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి.

క్షయ, ఉబ్బస వ్యాధులకు వుచిత వైద్యం - రండి.

బ్రాంచీలు : - తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరువబడును.

వాళ్ళు. నువ్వు అదృష్టవంతురాలివి శశీ! ఇలాంటి ఆశయాలూ, అభిమానాలూ అందరిలో ఉండవు.

అలాంటి నీ తత్వానికి మరింత పటుత్వం కలిగించేది ఆనంద్ మన స్తత్వం.

మీ ఇద్దరిదీ ఓ అ పూ ర్వ కలయిక శశీ!

నూరేళ్ళూ- మీ రిద్దరూ సుఖ శాంతులతోనూ, పిల్లాపాపల్తోనూ తరించి, ఎంతో సార్థకమైన జీవనాన్ని సాగించి వర్థిల్లుతారు. నా మాట ముమ్మాటికీ నిజమయ్యేట్టు మిమ్మల్ని అనుక్షణం అండగా నిలిచి కాపాడమని ఈ మావయ్య దేవుణ్నెప్పుడూ కోరుకుంటూనే ఉంటాడు.

గుడ్ లక్, వెళ్ళిరా శశీ! తప్పు, ఏడవకూడదు—"

అశ్రుధారా పూరితమైన కళ్ళను ఒత్తుకుంటూ ఒంగి రామారావు పాదాలకు నమస్కరించి అత్తవారింటికెళ్ళిపోయింది శశి.

* * *

"అమ్మకో సవితి తమ్ముడున్నాడు. అతని పేరు రామారావు. ఎక్కడో అనకాపల్లిలో చదువుకుంటున్నాడు— ఇంతకు మించి మరింకేం తెలీదు మామయ్యా, నువ్విక్కడికి వచ్చేదాకా!

స్కాలర్ షిప్ కంటిన్యూ అవుతోందని ఎమ్మెస్సీ చదవడానికని వైజాగ్ వచ్చావు. ఊహ తెలిసిన తరువాత అదే నిన్ను చూడటం...! చూసీచూడంగానే నే నే అనుభూతికి లోనవలేదు గాని... రాను రాను మాత్రం- నా మనసు ఆధీనం తప్పేది.

కేవలం జాలిపడే నీ విషయంలో కల్పించుకున్నానా అంటే....నన్ను నేను మోసగించుకోవాల్సొస్తుందేమో?

మొదట్లో చనువులేక జంకుతో దూరం దూరంగా మెదిలినా...తరువాత తర్వాత నువ్వు 'శశీ- శశీ!' అంటూ మనసారా పిలుస్తుంటే చెప్పలేని అనుభూతికి లోనైపోయాను. నీ క్కావలసినవి నువ్వడుగుతూంటే.....అవి అమర్చడం నా బాధ్యతగా, నా కర్తవ్యంగా ఫీలయ్యేదాన్ని. నువ్వు చెప్పే కబుర్లూ ... అనుభవాలూ వింటూంటే మనస్సు ఏవేవో లోకాల్లో విహరించేది.

'అంతకంటే ఇంకేం కావాలి?' అని ముచ్చటపడి మనసు విప్పి చెప్పాను అమ్మతో.

'నేన్నిన్ను గానీ చేసుకోడం తటస్థిస్తే... తను నూతిలో దూకడం ఖాయం' అని తేల్చేసింది అమ్మ.

చిత్రం-నిజం ఆలోచిస్తే, ఆవిడి కన్నా దగ్గిర బంధుత్వం కాదు మాదెవరిదీ నీతో.

మరెందుకు అంత మంకు పట్టు పట్టిందో అడిగితేనే, సగం నూతిలో దూకేందుకు సిద్ధపడింది...!

ఒకటి మావయ్యా...!

పడిన కష్టం ఊరికేపోలేదనీ... బియస్సీ క్వాలిఫికేషనుతోనే బ్యాంకులో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా సెలక్టయి.. పరీక్షలై పోగానే జాయినవడానికి పర్మిషన్ తీసుకుని రెడీగా ఉన్నావనీ...తద్వారా ఎంతో ఉన్నతమైన స్థానానికి చేరుకోబోతున్నావనీ...వీళ్ళకి స్ఫురించదు. వీళ్ళ దృష్టిలో నువ్వింకా వారాలు చేసుకునే అబ్బాయివే! ఇంతకంటే మరో ఆలోచనలేని ఈ జనాలు కలిసొస్తారని నేనెప్పుడూ అనుకోలేదులే. అందుకే-

నీకు ఉద్యోగం 'రెడీ' అనగానే నేనెంత సంబరపడిపోయానో తెలుసా మావయ్యా?.. ఓ చిన్న ఇంట్లో నువ్వూ...నేనూ..తృప్తిగా, ఆనందంగా,హాయిగాసంసారాన్ని.. నా కలలు నావి, మావయ్యా!

ఛ!..డబ్బెందుకు డాంబికానికి కాకపోతే, కావలసిన ఆత్మీయత కరువైనప్పుడు!.. నిజం చెబుతున్నాను మావయ్యా!.. డబ్బుండి సుఖపడలేని బతుకులు మా అందరివీ. నేనూ వాటికి అతీతురాల్ని కాలేకపోవడం కొంతయినా గ్రహచారం. కానీ జీవితంలో ఇప్పటిదాకా నిండుగా ఆనందంతో గడిపిన రోజులంటూ ఉన్నాయంటే... అవి నీ మంచి మనస్సుతో, నీకు తెలియకుండానే నేను దోబూచులాడుకున్న నాలుగు రోజులే మావయ్యా!

అందుకే-

సినిమాల్లోనూ, కథల్లోనూ అనేట్టు అంది గానీ... నిజంగా ఎందుకు నూతిలో దూకుతుంది అమ్మ? మనం పెళ్ళి చేసేసుకుంటే తనే సర్దుకుపోతుంది కొన్నాళ్ళు గోల పెట్టినా-అని సిద్ధపడితే...

అమ్మకి అమ్మలా తయారయ్యాడు ఆనంద్!

జస్ట్ యూనివర్సిటీలో చేరడానికి నువ్వొచ్చేముందే మాట వరసకి అమ్మవాళ్ళూ, వాళ్ళ అమ్మవాళ్ళూ... నా ప్రమేయమే లేకుండా ఓ మాట అనుకున్నందుకు, మిగిలిన కాస్త చదువునీ విదేశాల్లో పూర్తి చేసి వచ్చిన ఆనంద్ మాత్రం.. తు.చ. తప్పకుండా అమ్మ చేస్తానన్న పని చేసేస్తాడు.. నేను గానీ అతన్ని తిరస్కరిస్తే!

ప్రక్కింట్లో ఉండే మనిషేగా..

ఆనంద్ తత్వం నాకు చిన్నప్పట్నుంచీ బాగా తెలుసు. ముందూ వెనకా ఆలోచించడు, కచ్చితంగా ఆ పని చేసేస్తాడు.

అయినా కాస్తయినా మారేదేమోనని నచ్చ చెబుదామని చిన్న ట్రైల్ వేశాను.. టాపిక్ కదుపుతూ! అబ్బో!పట్టుకోడంకష్టమైపోయింది, మెలికలు తిరిగి పోయాడు.

ఇలా మాట్లాడితే ఏడ్చేసే ధైర్యవంతుడితోనా నా జీవితం ముడిపడబోతోంది అని వాపోతున్నాను. చెప్పలేనంత అసహ్యం .. చికాకు కలిగినా, నే రాజీ పడక తప్పలేదు మావయ్యా!

నాపరంగా ఓ పిరికి ప్రాణాన్ని హత్యచేసే కఠినత్వం లేకే, నాకు నేను సమాధానపడాల్సొచ్చింది.

నన్ను క్షమిస్తావు కదు మావయ్యా?"

అని చెప్పి మరీ వెళ్ళాలనుకుందిగానీ, నిజానికి 'మావయ్య తన గురించి తనే ఆలోచించలేదు. ప్రతిదీ చాలా సాధారణంగా తీసుకునే తత్వం తనది. అలా ఉండటం కూడా ఒక వరమేనేమో! అలాంటి వ్యక్తికివన్నీ చెబితే, అనవసరంగా బాధపెట్టినట్లవుతుందేమో! అందుకే తనకు తానుగా చెప్పనంతకాలం తను ఆశలు రేపెట్టానని కాని, తెగింపులేక చివరికి మోసగించానని కాని, కలలో కూడా అనుకోడుగాక అనుకోడు. ఆ తృప్తి చాలు-ఈ మాయదారి జీవితానికి' అని తన్ని తాను సంబాళించుకొని, "వెళ్ళొస్తా మావయ్యా!" అంది శశి చెమర్చిన కళ్ళతో అత్తగారింటికి వెళ్ళిపోతూ.

* * *

'కృష్ణమూర్తి వ్యక్తం చేసిన అభిప్రాయానికి తగ్గట్టేగాక, శశి తనపై చూపిన ప్రేమా, వాత్సల్యాల వల్లా, ఆదరాభిమానాల వల్లా, తనకి తానే అనుభవించిన తియ్యటి అనుభూతికి, పొరపాటున కూడా పొత్తు కుదరక అంతా విరుద్ధంగా, ఎందుకిలా సంభవించింది? అవును. ఎందుకిలా సంభవించింది?'

'ఆఁ తన్నిన్నాళ్ళూ ప్రేమించ లేదా? తనే భ్రమపడ్డాడా? లేక తనే మాట చెప్పుకోలేకపోవడంతో తన కిష్టం లేదని ఆమే బలవంతంగా తన కోర్కె నణచుకుందా? లేక నడమంత్రపు సిరికోసం, తనే గేలం వేశాడనుకుందా? ఏమిటి కారణం? వాటీజ్ ది రీజన్?'

ఈ ప్రశ్నలు వేధించే సమస్య లుగా మస్తిష్కంలో చేరి ప్రస్తుతానికి రామారావు బుర్ర పాడుచెయ్య లేదుకాని కొంతమటుకు ఆలోచింప జేశాయతన్ని.

అలా ఆలోచించినందుకు వెంటనే జవాబులు దొరికుంటే ఎలా ఉండేదోగాని, దొరకలేదు కాబట్టే మరి కొన్ని ఆలోచనలు ఎదురయ్యాయి.

కాని,

వాటి పరిస్థితి అదే అవడంతో, ఈగలూ, దోమలూ పుట్టుకొచ్చి నట్టు పుట్టుకొచ్చి మరిన్ని చేరి పోయాయి ఆలోచనలు.

ఆ మరిన్నిటి పర్యవసానమే చివరిగా చిన్న అనుమానపు బీజం!

అయితే,

ఆలోచనలు పెరిగినట్టు అనుమానాలు పెరగలేదుకాని, చేరిన ఒక్కటీ మస్తిష్కంలో దూరి, బైటాయించుకొని కూర్చుని తక్షణ కర్తవ్యం కోసం మాత్రం తరచి తరచి ఆలోచింపజేసిందతన్ని.

* * *

నిజం తెలియనీ, తెలుసుకోలేనీ పరంధామయ్యలాంటి వాళ్ళను కున్నారు- 'ఎంత పరీక్షల్లో ఫేలయి లైనా, రామారావు మళ్ళీ చద వచ్చుకాని, ఉత్తిపుణ్యాన నిండు ప్రాణం తీసేసుకుంటే ఏం సాధించినట్టనీ, ఏం కలిసొచ్చినట్టనీ.'

Published by K. Rajendra Babu; 80- Dhanalaxmi Colony. Madras- 600 026 and Printed by Vijaya Bapineedu at Vijaya Graphics; 210- Arcot Road, Madras- 600 026. Phone: 422233.
Editor : VIJAYABAPINEEDU.